క్లుప్తంగా

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి అశోక్‌కుమార్

మడకశిర: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి అశోక్‌కుమార్ కోరారు. శనివారం పట్టణంలోని జడ్పీ బాలికోన్నతపాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు, బాలికలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. మహిళలు తమ చట్టాలతో రక్షణ పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. న్యాయవాది గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలి



మట్లాడుతున్న రామ్‌కుమార్

మడకశిర: ప్రభుత్వం మడకశిర ప్రాంతంలో తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలని వక్తలు కోరారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో శనివారం జలసాధన సమితి ఆధ్వర్యంలో చర్చా వేదిక జరిగింది. జలసాధన సమితి జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్ మాట్లాడుతూ మడకశిర ప్రాంతంలో హంద్రీ-నీవా పనులను పూర్తి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఏడీసీసీ బ్యాంకు మాజీఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, జలసాధన సమితి కార్యదర్శి గంగిరెడ్డి, ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టు రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, సమితి నాయకులు సోమ్‌కుమార్, నవీన్, నర్సేగౌడ్ పాల్గొన్నారు.

జలసాధన కమిటీ ఏర్పాటు

ఈసందర్భంగా నియోజకవర్గ జలసాధన కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడిగా ఆనందరంగారెడ్డి, కార్యదర్శిగా సోమ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఉగ్రనరసింహప్ప, సభ్యులుగా నర్సేగౌడ్, వేమారెడ్డి,ఉమేష్, పవిత్ర, రామాంజినేయులు, పురుషోత్తం, సోమన్న,శివాజీ,హనుమంతరాయప్ప, రంగనాథ్, హనుమంతు, రామకృష్ణారెడ్డి ఎంపికయ్యారు.

ఘనంగా జ్యోతుల ఉత్సవం



జ్యోతులతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

రొళ్ల: మండల కేంద్రంలో వెలసిన శనీశ్వరాలయంలో శ్రావణ మాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని జ్యోతుల ఉత్సవం ఘనంగా జరిగింది. శనీశ్వరుని మూల విగ్రహానికి అభిషేకాల అనంతరం పంచలోహ కావచాలతో పాటు వెండి ఆభరణాలు, పూలతో అలంకరణ చేసి మహామంగళారతి చేశారు. రొళ్లకొండ, మారుతి కాలనీ చెందిన మహిళలు బియ్యం పిండితో చేసి జ్యోతులను ఊరేగింపుగా తీసువచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి స్వామికి సమర్పించారు. తర్వాత స్వామి విగ్రహం ఎదుట నల్లటి నువ్వులతో జ్యోతులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. రొళ్ల లక్ష్మీ నరసింహస్వామి, జీరిగేపల్లి అమ్మాజీ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు

రొళ్ల: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీం బంపర్ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు అన్నారు. శనివారం కొడగార్లగుట్ట గ్రామంలోని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప మామిడి తోటలో సర్పంచ్ ప్రకాష్ అధ్యక్షతన అనంతరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరాజు మాట్లాడుతు టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. టీడీపీ నాయకులు దాచుకోవడం, దోచుకోవడం, పంచుకోవడంతోనే సరిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామిలో ఇప్పటి వరకు 99 శాతం సీఎం వైఎస్ జగన్ నెరవేర్చారని గుర్తు చేశారు. టీడీపీ నాయకులు ఎన్ని యాత్రలు చేసిన కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇప్పటి నుంచి గ్రామ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పని చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేయడానికి సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తాను పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేసిన విషయాన్ని గుర్తించి ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి తిరిగి రావాలని చెప్పడంతో తాను మీ అందరి నిర్ణయం మేరకు తిరిగి వైఎస్సార్‌సీపీ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు.

మరపురాని మహానేత వైఎస్సార్

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- దివంగత నేత వైఎస్ రాజశేఖ రెడ్డికి జన నీరాజనాలు



పెనుకొండ: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



హిందూపురం: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న సమన్వయకర్త టి.ఎన్.దీపిక

పెనుకొండ రూరల్: హంద్రీ-నీవా ప్రాజెక్ట్ ద్వారా రైతుల వలసలు నివారించిన నేత, జలయజ్ఞ ప్రదాత వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే శంకరనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కష్టాలను తెలుసుకున్న వైఎస్సార్..జలయజ్ఞం ద్వారా రాయలసీమకు నీరు అందించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. రాయలసీమ జిల్లాలకు జీడిపల్లి,గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లతోపాటు పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి కుప్పం నియోజకవర్గానికి కూడా నీరు అందించి, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించారన్నారు. విద్యారంగ అభివృద్ధికి వైఎస్సార్ చేసిన కృషి మరువలేనిదని వైఎస్సార్ టీచర్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు అన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్లారెడ్డి, నరసింహమూర్తి, కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్‌లు గంగమ్మ, జిలాన్ ఖాన్, అంజినాయక్, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: గోరంట్ల మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు, రైతులు, అభిమానులు ఘనంగా జరిపారు. పార్టీ మండల కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి, గుమ్మయ్యగారి పల్లి క్రాస్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాంనాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, గోరంట్ల సహకార సంఘం అధ్యక్షుడు కొండ్రెడ్డిపల్లి శంకర్‌రెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు నాగేనాయక్, రంగారెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, హిదయతుల్లా, మేదర శంకర, రాజేంద్రప్రసాద్, రాఘవేంద్రస్వామి, రాజారెడ్డి, నారాయణరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కేవై లక్ష్మీనారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త రవిశేఖర్ రెడ్డి, ముఖ్య నాయకులు నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సర్పంచులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 14 వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు.

మడకశిర: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పోయిన వ్యక్తి వైఎస్సార్ అని కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని అన్నారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు మునుపు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మడకశిరలోని ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నళిని మాట్లాడుతూ వైఎస్సార్ పేదల పెన్నిధి అని కొనియాడారు. వైఎస్సార్ తన హయాంలో దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేదలను ఆదుకుంటున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగేంద్ర మాట్లాడుతూ వైఎస్సార్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, ఎంపీపీ కవిత, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, గోపి, రవీంద్రరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, కౌన్సిలర్లు అన్సర్, మేఘన రమేష్, వైస్ ఎంపీపీ బజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

అగళి: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించాయి. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేంద్ర, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల కేంద్రంతో పాటు పిల్లిగుండ్ల క్రాస్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు శనివారం జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత మడకశిర రోడ్డులో జెడ్పీటీసీ ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు 'జోహార్ వైఎస్సార్' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వైఎస్సార్ చేపట్టిన సంక్షేమ పథకాలను కొనియాడారు. తర్వాత హాజరైన నాయకులకు అన్నదానం చేశారు. జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంతోష్, సర్పంచులు సదాశివప్ప, చిన్నరంగప్ప, శారదమ్మ, నరసింహప్ప, లక్ష్మమ్మ, హరికృష్ణ, అనిత, కరియమ్మ, ప్రకాష్, ఎంపీటీసీలు నాగరాజు, సౌమ్య, శివన్న, సుమ, లక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరాపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప పేర్కొన్నారు. శనివారం స్థానిక శిరా రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ గగన, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, సీనియర్ నాయకులు నాగేంద్రప్ప, సదానందగౌడ, ప్రసాద్, నారాయణ, సురేష్, ఎంపీటీసీలు జయరామ్, లక్ష్మిదేవి, సర్పంచులు పాల్గొన్నారు.

పరిగి: పరిగి మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు శనివారం జరుపుకున్నారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరామప్ప, కాణిపాకం ఆలయ బోర్డు మెంబర్ మారుతీస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

హిందూపురం: మరపురాని మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఆంధ్రులు ఎన్నటికీ మరవలేమని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా హిందూపురంలోని పరిగి బస్టాండ్‌లో పూలతో అలంకరించిన వైఎస్సార్ విగ్రహానికి దీపిక గజమాల వేసి పార్టీ నాయకులతో కలసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత, రైతుల పక్షపాతిగా వ్యవసాయానికి పెద్దపీట వేసి హరితాంధ్రాప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో వైఎస్సార్ వేసిన ముద్ర చెరగనిదన్నారు. జలయజ్ఞంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను నిర్మించి సస్య శ్యామలం చేసిన ఘనత ఆయనదేనన్నారు. హిందూపురం, మడకశిర ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించారన్నారు. రాజన్న ఆశయాలను నేరవేర్చడానికి అనునిత్యం శ్రమిస్తూ జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలన్నారు. అనంతరం బైపాస్‌రోడ్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. అలాగే పరిగి బస్టాండ్‌లో పార్టీ సమన్వయకర్త టి.ఎన్.దీపికతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, పార్టీ నాయకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, డైరెక్టర్లు జనార్దన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్రకార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఇలియాజ్, కౌన్సిలర్లుశివ, మారుతిరెడ్డి, నాగేంద్ర బాబు, షాజియా,మణి,మల్లికార్జున,రోషన్, మండల కన్వీనర్ శ్రీరామిరెడ్డి, ప్రశాంత్‌గౌడ్, నాగమణి, వాల్మీకి నరేష్, సిపిసీ సాదిక్, శివశంకర్‌రెడ్డి, రహమత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల పథకాలు ప్రతి కుటుంబానికీ వరం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నవరత్నాల పథకాలు ప్రతికుటుంబానికి వరమని పలువురు నాయకులు అన్నారు.స్థానిక టీచర్స్‌కాలనీలోని ఆగ్రోచైర్మన్ నవీన్‌నిశ్చల్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్లిన మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని, తండ్రి అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకొని మిట్టమీదపల్లిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, జెడ్పీటీసీ నాగభూషణ్, నాయకులు రంగనాథ్, రామకృష్ణారెడ్డి, కృష్ణవేణి, నంజప్ప, దేవరాజు, ఆనంద్, సుధాకరరెడ్డి, పురుషోత్తమరెడ్డి, లోకేష్‌రెడ్డి, అమర్ తదితరులు పాల్గన్నారు.

చిలమత్తూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంపీపీ వీఎస్ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులలర్పించారు.. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, పార్టీ మండల మాజీ కన్వీనర్ రాజారెడ్డి, సదాశివరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షుడు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం లేపాక్షి దేవాలయం ఎదుట పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, అగ్రి బోర్డు చైర్మన్ ప్రభాకర్, నాయకులు శంకరప్ప, తిప్పన్న, బోర్ల అంజినరెడ్డి, నిస్సార్, నరసప్ప, చలపతి, శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధుమతిరెడ్డి



చిలమత్తూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళలర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు



లేపాక్షిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పరిగి: వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు



మడకశిర: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుడిబండ: వైఎస్సార్ విగ్రహానికి నమస్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గోరంట్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రొద్దంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అగళి : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అమరాపురం: వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రొళ్ల : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, నాయకులు

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

హిందూపురం: వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మలుగూరు పంచాయతీ సర్పంచ్ రమేష్, ఎంటీసీ తులసీల ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డిని కలసి ఘనంగా సన్మానించారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మలుగూరు పంచాయతీలోని వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగావేణురెడ్డి మాట్లాడుతూ మలుగూరు పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తామని, త్వరలోనే గ్రామపరిసరాల్లో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా సర్వేలు సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా మెడికల్‌కాలేజ్, క్యాన్సర్ ఆస్పత్రి వంటి నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం సర్వే సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, పార్టీ మండల కన్వీనర్ శ్రీరామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, ఫరూక్, నాయకులు మిల్‌నరసింహప్ప, నాగరాజు,వెంకటేష్, నరసింహప్ప, అంజినప్ప, శంకర పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

పెనుకొండ రూరల్: ఉమ్మడి జిల్లా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. 26 ఏళ్లలోపు వయసుండి, ఇంటర్, డిగ్రీ, ఆపై విద్యార్హతలు ఉన్నవారు అర్హులన్నారు. శిక్షణలో ఎంఎస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ ఇవ్వనున్నారు. మరిన్ని వివరాలకు సెల్: 7989479371లో సంప్రదించొచ్చు.

గుప్త నిధుల వేటగాళ్ల అరెస్ట్

పెనుకొండ రూరల్: గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న ఐదుగురిని పోలీస్‌లు శనివారం అరెస్ట్ చేశారు. పట్టణ సమీపంలోని వగ్గప్పగారి కుంటవద్ద కొండ ప్రాంతంలో తవ్వకాలు చేపట్టిన వినోద్, వెంకటేష్, బసవ, పెద్దన్న, శ్రీరాములును అదుపులోకి తీసుకుని, వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు.

రొళ్లలో డివిజన్ స్థాయి స్పందన రేపు

పెనుకొండ రూరల్: మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలంలో సోమవారం డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ కార్తీక్ ఓ ప్రకటనలో తెలిపారు. డివిజన్, మండల స్థాయి అధికారులందరూ స్పందన కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

సంక్షిప్త సమాచారం

హెల్మెట్ తప్పనిసరి

పెనుకొండ రూరల్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఎస్‌ఐ రమేష్ సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని పీఫారం వద్ద నిబంధనలకు విరుద్ధంగా హెల్మెట్ ధరించకుండా వెళ్లే వాహనదారులకు జరిమానా వేశారు.

ఆహార పొట్లాల పంపిణీ

హిందూపురం టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అనాథలకు ఆహార పొట్లాలను అందజేశారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రార్థనా మందిరాల వద్ద యాచకులకు, అనాథలకు ఆహార పొట్లాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీరాములు, సుభాష్ గాంధీ, రాజారెడ్డి, చందన్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పక్కాగా జరగాలి

పెనుకొండ రూరల్: ఓటరు జాబితా రీవెరిఫికేషన్ పక్కాగా జరగాలని సబ్ కలెక్టర్ కార్తీక్ సూచించారు. శనివారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఫారం-7 తొలగించిన ఓటర్ల జాబితా రీవెరిఫికేషన్ 6వ తేదీ నుంచి అన్ని మండలాల్లో స్పెషల్ ఆఫీసర్ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు.

బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేత



అగళి: మండల కేంద్రంలోని వలంటీర్ రంగనాథ్ బెంగళూరుకు వెళ్లి లబ్ధిదారులికి పింఛన్ అందజేశాడు. అగళికి చెందిన వృద్ధురాలు సత్యప్రేమ బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని అక్కడే ఉంటోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ శనివారం బెంగళూరుకు వెళ్లి ఆమెకు పింఛన్ సొమ్ము అందజేశాడు.

పంచాయతీకి రూ.4 లక్షల ఆదాయం

అమరాపురం: స్థానిక మేజర్ పంచాయతీకి చేపల చెరువు వేలం ద్వారా రూ.4 లక్షలు ఆదాయం సమాకూరింది. స్థానిక గ్రామ సచివాలయంలో శనివారం ఈఓ భాస్కర్ ఆధ్వర్యంలో చేపల చెరువు వేలం నిర్వహించారు. క్యాదిగుంట గ్రామానికి చెందిన రవి రూ.4 లక్షలకు చేపల చెరువును దక్కించుకున్నాడు.

కంచెలకు విద్యుత్ సరఫరా చేయొద్దు

చిలమత్తూరు: అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు కొందరు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, అలా చేయడం ద్వారా మనుషులతో పాటు జంతువులకు ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉందని ఎవ్వరూ విద్యుత్ సరఫరా చేయవద్దని ఎస్‌ఐ సూచించారు. శనివారం ఆయన గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.

ఉపాధ్యాయుడికి ఉత్తమ అవార్డు

పావగడ: రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరసికెరె ప్రభుత్వ పాఠశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు జిహెచ్ రేణుకా రాజ్ ఎంపికయ్యారు. ఏటా రాజ్య ఉపాధ్యాయుల కళ్యాణ నిధి, విద్యార్థుల క్షేమాభివృద్ధి నిధి సంయుక్తంగా అందించే ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రశస్తి 2022-2023కు రేణుకారాజ్‌ను వరించింది. ఈ నెల 5న బెంగళూరులో ప్రశస్తి అందుకోనున్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

చిలమత్తూరు: మండలంలోని కోడూరు బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎంపీపీ పురుషోత్తమరెడ్డి ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టినట్టు ఎంపీపీ తెలిపారు. ఎంపీటీసీ మంజునాథ్‌రెడ్డి, సర్పంచ్ మురళి, సింగిల్‌విండో చైర్మన్ హనుమంతరెడ్డి, గిరిధర్‌రాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అశ్వర్థరెడ్డి, ఆదినారాయణ, అయూబ్, రవీంద్రరెడ్డి, షాకీర్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

లేపాక్షి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి, ఇద్దరు పిల్లలతో పాటు మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. చిలమత్తూరు మండలం గుమ్మాలపల్లికి చెందిన రాజశేఖర్‌రెడ్డితో పాటు భార్య, ఇద్దరు పిల్లలు, అతని మామ కారులో కొడికొండ చెక్ పోస్టు నుంచి హిందూపురం వైపు వెళుతున్నారు. లేపాక్షి మండలం కొండూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పెట్రోలు వేయించుకోవడానికి వెళ్తూ.. పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో కారుకు తగలడంతో ద్విచక్రవాహనదారుడు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో.. స్తంభం విరిగిపోయింది. వెంటనే సర్పంచ్ ఆదినారాయణ సబ్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరా నిలిపి వేయించిన అనంతరం కారు డోర్ తెరిచి ఆ ఐదుగురిని బయటకు తీసుకున్నారు. అందరు క్షేమంగా బయట పడడం ప్రతి ఒక్కరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

వైభవంగా శ్రావణ శనివారం పూజలు

పావగడ/లేపాక్షి/అగళి/మడకశిర రూరల్/అమరాపురం/హిందూపురం: పావగడలోని శనీశ్వరాలయంలో నిజ శ్రావణ శుద్ధ తదియ శనివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు శనీశ్వరుడి దర్శనం కోసం క్యూలలో బారులు తీరారు. సర్వ సేవా పూజల్లో భాగంగా శని దోష నివారణకు శనీశ్వరస్వామికి తైలాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక భవనంలో ఏర్పాటు చేసిన నవగ్రహ పూజల్లో పాల్గొని సకల పాపాలు తొలగించమని దేవుడిని ప్రార్థించారు. ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో 9 నల్ల వత్తులు సమర్పించి 9 సార్లు అగ్ని గుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దీక్షా మంటపంలో భక్తులు దేవుడికి తల నీలాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. లేపాక్షి మండల కేంద్రంలోని చిన్నచెరువు కట్టమీద వెలిసిన ఆంజనేయస్వామికి శ్రావణ మాసం సందర్భంగా శనివారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగళి మండలం నరసంబూదిలోని లక్ష్మీరంగనాథస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మడకశిర మండలం సింగేపల్లి ఆంజనేయస్వామికి శనివారం మహిళలు జ్యోతుల ఉత్సవాలు నిర్వహించారు. అలాగే అమరాపురం, హిందూపురం మండలాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో శ్రావణ మాస పూజలు వైభవంగా నిర్వహించారు.